క్లుప్తంగా

యంత్ర పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలి

మోత్కూరు : రైతులకు సబ్సిడీపై అందజేసే వ్యవసాయ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏఓ వడ్డేమాన్ కీర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన రైతులు ఈ నెల 14వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని అప్లికేషన్ ఫారమ్‌తో పాటు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం జీరాక్స్ ప్రతులతో పాటు ఫొటో జత చేసి క్లస్టర్ వేదికలలో ఏఈఓలు, ఏఓకు అందజేయాలన్నారు. 76 బ్యాటరీస్ స్ప్రేయర్లు, 12 పవర్ స్ప్రేయర్లు, 4 రొటోవేటర్లు, 1 స్కీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్, 4 కల్టివేటర్లు (కేజీ వీల్స్), 1 పవర్ వీడర్, 1 బ్రెష్ కట్టర్, 1 పవర్ టిల్లర్, 1, స్ట్రాబెల్లర్ చొప్పున అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆసక్తి గల రైతులు యంత్ర పరికరాల కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

మత్స్యగిరి ఆలయంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న అనంతరెడ్డి

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఆదివారం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంత రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, వాకిటి శరత్ పవన్ రెడ్డి, తుమ్మల కృష్ణా రెడ్డి, జంగారెడ్డి, నరేందర్ రెడ్డి, బుర్ర నర్సింహ, దామెర అంజయ్య, కొప్పుల బాల రాజు, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



తంగెళ్ల దశరథ

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఆదివారం కురుమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తంగెళ్ల దశరథ, ఉపాధ్యక్షుడిగా బుగ్గ లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా రాసూరి శ్రీనివాస్, కార్యదర్శిగా గడ్డమీది నాగరాజు, కోశాధికారిగా గొరిగె కృష్ణతో పాటు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.కురుమ యువజన సంఘం అధ్యక్షునిగా కవిడ రాజశేఖర్, ఉపాధ్యక్షునిగా జెట్ట రవితేజ, ప్రధానకార్యదర్శిగా కర్రె భానుప్రసాద్, సహాయ కార్యదర్శిగా మోటె నవీన్, మైల జంగులు, కోశాధికారిగా మైల మహేశ్, తంగెళ్ల మల్లేశ్, క్రీడల కార్యదర్శిగా గడ్డమీది నరేశ్‌ను ఎన్నుకున్నారు. బీరప్పదేవాలయ కమిటీ ఎన్నిక బీరప్పదేవాలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మైల బీములు, ఉపాధ్యక్షునిగా తంగెళ్ల నర్సింహ, ప్రధానకార్యదర్శిగా కొడె మల్లేశ్, కార్యదర్శిగా మోటె లింగం, కోశాధికారిగా కాలిన సత్యం ఎన్నికయ్యారు.

పాల సంఘం చైర్మన్‌గా వనగంటి మహేష్



మహేష్

వలిగొండ : మండలంలోని పహిల్వాపురం గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం నూతన చైర్మన్‌గా గ్రామానికి చెందిన పాడి రైతు వనగంటి మహేష్ ఆదివారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లు గ్రా గామానికి చెందిన రాగీరు మల్లేశం, ఏనుగు మాధవరెడ్డి, బందారపు మహేశ్వరీ, ముడుపు బుచ్చిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్, డైరెక్టర్లరె పలువురు శాలువాతో సన్మానించారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు కాడిగళ్ల రాములమ్మ, రాపోలు నర్సింహా లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాలకు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు కేసిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి లు రూ. 5 వేలతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల వెంకటేశం, షేక్ రసూల్, పులిపలుపుల రాములు, ఆకుల మల్లేశం, పులిపలుపుల అంజయ్య, ఏనుగుల నర్సింహ, యాదయ్య, జంగం రాములు, పట్టేడి జగన్, కాడిగళ్ల రమేష్, లింగయ్య, పగిళ్ల రమేష్,కాడిగాళ్ల బుచ్చయ్య పాల్గొన్నారు.

బత్తిని స్వామికి నివాళి

వలిగొండ : మండలకేంద్రానికి చెందిన బత్తిని స్వామి ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందాడు. ఆల్ ఇండియా మోటారు ట్రాన్స్‌పోర్ట్ రాష్ట్ర కమిటీ సభ్యుడు , సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరి మల్లేశం ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నానచర్ల రమేష్, ఆవుల శ్రీను, ఎగ్గే మల్లేశం, గొలుసుల నర్సింహ, పాలేర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పంతంగిలో సమస్యల తిష్ట

- అధ్వానంగా రోడ్లు, డ్రెయినేజీలు
- పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో నిండుతున్న ఖాళీ ప్రదేశాలు
- విజృంభిస్తున్న దోమలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



ఓ వీధిలో రోడ్డు వెంట పెరిగిన పిచ్చి మొక్కలు



డ్రెయినేజీ పైప్‌లైన్ కోసం తవ్విన గుంతలతో అధ్వానంగా ఉన్న వీధి

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని పంతంగి గ్రామంలో సమస్యలు తిష్టవేశాయి. గ్రామంలో సుమారు 5వేల జనాభా ఉండగా 3050 మంది ఓటర్లు ఉన్నారు. గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేక నరకయాతన అనుభవిస్తున్నామని.. పిచ్చిమొక్కలు పెరిగి దోమల బెడద ఎక్కువైందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో హెచ్‌ఎండీఏ నిధులతో గతంలో చేపట్టిన పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో వేసిన డ్రెయినేజీ పైపుల సామర్థ్యం సరిపోకపోవడంతో వాటి స్థానంలో పెద్ద పైపులు వేయడం కోసం తీసిన గుంతలతో వీధులు అధ్వానంగా మారాయి. 9వ వార్డులో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. డ్రెయినేజీ నిర్మాణ పనులు చేసే కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేస్తుండడంతో తవ్విన గుంతలను పూడ్చకపోవడంతో వీధుల్లో నడిచి వెళ్లే పరిస్థితి లేదు. పంచాయతీ సిబ్బంది చెత్త సేకరణ చేపట్టకపోవడంతో వీధుల్లో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. గ్రామంలో ఉన్న ఓపన్ డ్రెయినేజీ దెబ్బతినడంతో మురుగు నీరు రోడ్లపైకి వస్తోంది. దీంతో దోమల బెడదతో రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం దోమల మందు(ఫాగింగ్)కూడా చేయడం లేదని.. పారిశుద్ధ్య పనులు చేయించడంతో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఇబ్బంది పడుతున్నాం



గ్రామంలో రోడ్ల వెంట పిచ్చి మొక్కలు పెరిగి దోమలు విజృంభిస్తున్నాయి. గ్రామంలో దోమలమందు కొట్టడం లేదు. వర్షాకాలం కావడంతో రోగాలు ప్రబలే అవకాశం ఉంది. అధికారులు స్పందించి వీధుల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి దోమల మందు పిచికారి చేయించాలని కోరుతున్నాం.

– కొయగూర ధనమ్మ, పంతంగి

పట్టించుకోవడం లేదు



గ్రామంలో 9వ వార్డులో డ్రెయినేజీ నిర్మాణం చేస్తామని రోడ్డును తవ్వారు. నెల రోజులు గడుస్తున్న డ్రెయినేజీ నిర్మాణం పనులు చేయడం లేదు. బయటికి వచ్చి రోడ్డు వెంట నడవాలంటే ఇబ్బందిగా ఉంది. తక్షణమే డ్రెయినేజీ నిర్మాణం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

– మనోజ్‌కుమార్, పంతంగి

నిధులు కొరత ఉంది



పంచాయతీ ఖాతాలో డబ్బులు లేవు. నిధుల కొరతతో తీవ్రంగా ఉంది. ది చెత్త ట్రాక్టర్ నడిపించడానికి డిజిల్ కు డబ్బులు లేవు. రెండు రోజులకొకసారి చెత్త సేకరించాల్సి వస్తుంది. డ్రెయినేజీ నిర్మాణం చేసే కాంట్రాక్టర్ సమాచారం లేకుండానే రోడ్లు తవ్వడంతో రోడ్లన్నీ అధ్వానంగా తయారయ్యాయి. త్వరలోనే దోమల మందు పిచికారి చేయిస్తాం.

– చింతల శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి

ఓ వైపు వాహనాలు.. మరో వైపు జనాలు

- హైవేపై వాహనాల రద్దీ.. ప్రయాణికులతో కిటకిటలాడిన సర్వీస్ రోడ్డు
- ఇబ్బందులు పడిన స్థానికులు



జాతీయ రహదారిపై వాహనాల రద్దీ, జనంతో కిక్కిరిసిన సర్వీస్‌రోడ్డు

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఆదివారం ఎటువైపు చూసినా రద్దీ వాతావరణమే కన్పించింది. హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ నెలకొనగా, దానికి ఇరువైపులా ఉన్న సర్వీస్‌రోడ్లు జనంతో కిటకిటలా డాయి. వరుస సెలవులు, రాఖీ పండుగ తిరుగు ప్రయాణంతో పాటు వివాహాలు, గ్రామ దేవతల పండుగలకు వచ్చే జనాలకు తోడు వారాంతపు సంతకు సరుకులు కొనుగోలు చేసేందుకు వచ్చే స్థానికులు, వలస కార్మికులతో పట్టణంలోని రోడ్లన్నీ జనంతో నిండిపోయాయి. హైవేపైకి ఎక్కలేక, సర్వీస్‌రోడ్ల మీదుగా రాకపోకలు సాగించలేక స్థానిక వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇదిలా ఉండగా పట్టణంలోని పలు జంక్షన్‌లను మూసివేయడంతో మరిన్నీ ఇబ్బందులు ఎదురయ్యాయి. వరుస సెలవులు, పండుగ సమయాల్లో ప్రతిసారి ఇలాగే ఉంటుందని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యకు అధికారులు ఏదైనా పరిష్కారం చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదకరంగా గుంతలు



ధర్మారెడ్డిపల్లి- వంకమామిడి మధ్య ప్రమాదకరంగా ఉన్న గుంత



భీనమపల్లి సమీపంలో..

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని భీమనపల్లి గ్రామ శివారులో, ధర్మారెడ్డిపల్లి, వంకమామిడి గ్రామాల మధ్యన మెయిన్‌రోడ్డుపై గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. రోడ్డుపై ఏర్పడిన గుంతలను గుర్తించేందుకు స్థానికులు గుంతలో తాటిమట్టలను ఉంచారు. ఈ రహదారిపై నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్న సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని పలువురు కోరుతున్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

చౌటుప్పల్ : రైతుల సంక్షేమమే ధ్యేయమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. ఆదివారం మార్కెట్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెట్ ఎదుట హైవే వెంట నూతనంగా నిర్మించిన కాంప్లెక్స్ మడిగలకు మరోమారు టెండర్లు పిలుస్తామన్నారు. రైతులకు కావాల్సిన అన్ని రకాల వసతులు, సౌకర్యాలను అందుబాటులో ఉంచుతామన్నారు. మార్కెట్‌లో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు, మార్కెట్ సెక్రటరీ రవీందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, వెలిమినేడు సింగిల్‌విండో చైర్మన్ రఘుమారెడ్డి, డైరెక్టర్లు వెంకటేశం, శంకర్‌నాయక్, చంద్రకళ, గౌస్‌ఖాన్, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్, రాజిరెడ్డి, వెంకటేష్, విజయ్‌కుమార్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం బీఆర్‌ఎస్ పట్టణ, మండలకమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కుమ్మరివాడలోని గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక రైతు బజార్ ఎదురుగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ బాలరాజు, నాయకులు జడల అమరేందర్‌గౌడ్, కొల్పుల అమరేందర్, ఎనబోయిన ఆంజనేయులు, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యర్శులు ఏవీ కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, బీరు మల్లయ్య, ఖాజీ అజీమోద్దీన్, ఇట్టబోయిన గోపాల్, ఎడ్ల సత్తిరెడ్డి, సూరేపల్లి రమేష్, మల్లయ్య, వినోద్, రాజు,మధుసూదన్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, భిక్షపతి, ర్యాకల శ్రీనివాస్, వీరేష్, లక్ష్మణ్, నర్సింగ్‌రావు, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ఆలయానికి వెళ్లే దారి లేక..



చెక్క బల్లాలతో పోచమ్మ ఆలయానికి వెళ్లేందుకు దారి ఏర్పాటు చేస్తున్న యువకులు

బీబీనగర్: మండలంలోని భట్టుగూడెం గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి వెళ్లేందుకు దారి కష్టాలు తీరడం లేదు. గ్రామంలోని చెరువు నిండి అలుగు పోస్తుండడంతో ఆలయానికి వెళ్లే దారిలో నీరు ప్రవహిస్తోంది. అయితే ఆదివారం బోనాల పండుగ సందర్భంగా ఆలయానికి వెళ్లేందుకు వీలు లేకుండా ఉండడంతో ఎస్సీ కాలనీకి చెందిన యువకులు స్పందించారు. నీళ్లల్లోనే స్టేజికి ఉపయోగించే చెక్క బల్లాలను పరిచి దారిని ఏర్పాటు చేశారు. దీంతో మహిళలు బోనాలు ఎత్తుకుని చెక్క బల్లాలపై నడుచుకుంటూ వెళ్లి ఆలయంలో బోనాలు సమర్పించారు. ప్రతి ఏడాది వర్షాకాలంలో ఆలయానికి వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు వాపోతున్నారు. తమ సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదని ప లువురు యువకులు వాపోతున్నారు. ఇప్పటికై నా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఆలయానికి వెళ్లేందుకు రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

ట్రస్టు జిల్లా కార్యదర్శిగా గొలుసుల బాలరాజు



నియామక పత్రం అందుకుంటున్న బాలరాజు

మోత్కూరు : ఉమ్మడి నల్లగొండ జిల్లా తెలంగాణ వడ్డెర కార్మిక సంఘం అండ్ చారిటబుల్ ట్రస్టు జిల్లా కార్యదర్శిగా మోత్కూరు పట్టణానికి చెందిన గొలుసుల బాలరాజును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అవిలుమల్లు ఆదివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్టు సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తానన్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

వలిగొండ : మండలకేంద్రానికి చెందిన బత్తిని స్వామి, పోలేపాక నర్సమ్మ, యాట శంకరయ్య, పోలేపాక కొండల్, రచ్చ శ్రీనివాస్, పబ్బు అండాలు, ఎగ్గే నవీన్ ఇటీవల మృతి చెందారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం మృతుల కుటుంబాలను పరామర్శించి వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నూతి రమేష్, కుంభం విద్యాసాగర్ రెడ్డి, వెంకట పాపిరెడ్డి, పాశం సత్తి రెడ్డి, బత్తిని సహదేవ, చిలుగూరి సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డికి..

ఆలేరు : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆలేరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సీహెచ్. శ్రీనివాస్‌రెడ్డిని ఆదివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. ఆయన వెంట పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

బోనమెత్తిన పల్లెలు

భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలతో పాటు చౌటుప్పల్, సంస్థాన్‌నారాయణపురం, రామన్నపేట, మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లోని పలు గ్రామాల్లో ఆదివారం బోనాలు పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పుచప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య ఊరేగింపుగా గ్రామ దేవతలకు ఆలయాల వద్దకు వెళ్లారు. ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



రాజాపేటలో బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు, యువతులు



భువనగిరి : మీనానగర్‌లో బోనాలతో మహిళలు, యువతులు



అడ్డగూడూరులో..



మోత్కూరు : ఆరెగూడెంలో..



మోటకొండూర్‌లో..



సంస్థాన్ నారాయణపురంలో..



గుండాల : బోనాలతో మహిళలు



తుర్కపల్లి: వాసాలమర్రిలో..



అడ్డగూడూరులో..



చౌటుప్పల్ రూరల్ : పెద్దకొండూర్‌లో..



భూదాన్‌పోచంపల్లి : మద్దెలమ్మదేవి ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు



భూదాన్‌పోచంపల్లి : సల్లోనిగూడెంలో పూజలు చేస్తున్న నాయకులు



రామన్నపేట : ఉత్తటూరులో ..



బోనాలతో మహిళలు, చిన్నారి



బొమ్మలరామారం : నాగినేనిపల్లిలో ..



మోటకొండూర్‌లో..